Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
Cell: 93953 85229
86887 83383
hmda Growing Global
GHMC
RERA
TC
TAGARAM CONSTRUCTIONS
DREAM TO REALITY
GSTIN : 36AALCT0108J1ZD
CIN :U68200TS2024PTC185715
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 151 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 06 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-



# రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడమే మా కర్తవ్యం

**శాసనసభ / హైదరాబాద్ :** మనది రైజింగ్ తెలంగాణ... కాబట్టి దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని బోయినపల్లి గాంధీ తత్వ చింతన కేంద్రంలో కులగణనపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కులగణన సర్వేను ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. కులగణనపై తమ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే ప్రథమ కర్తవ్యమన్నారు. కులగణనను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. కులగణనను త్వరితగతిన పూర్తి చేసి బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లను అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కులగణనను 2025 జనగణనలో పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఈ వేదిక పైనే తీర్మానం చేస్తున్నామన్నారు.

మిగతా »»2లో

- తెలంగాణలో కులగణన దేశానికే ఆదర్శం: రాహుల్ గాంధీ
- కులగణన సర్వేను తమ ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్న సీఎం
- కులగణనను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనేది రాహుల్ ఆలోచన అని వెల్లడి
- 2025 జనగణనలో ఈ కులగణనను పరిగణలోకి తీసుకోవాలన్న సీఎం

## రేషన్ కార్డుదారులకు
### తెలంగాణ ప్రభుత్వం శుభవార్త



2

- వచ్చే ఏడాది జనవరి నుంచి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని వెల్లడి
- సన్నధాన్యంపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని వ్యాఖ్య
- ధాన్యం సేకరణను విజయవంతం చేయాలని పిలుపు

## 7 గ్యారంటీలతో జేఎంఎం కూటమి మేనిఫెస్టో
## 450కే సిలిండర్..15 లక్షల ఆరోగ్య బీమా

**ఢిల్లీ/ శాసనసభ :** జారండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి మేనిఫెస్టో విడుదల చేసింది. జారండ్ ముక్తి మోర్చా (జేఎంఎం), కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐ-ఎం కూటమి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటించింది.రాంచీలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీఎం హేమంత్ సోరెన్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఏడు హామీలతో ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేశారు.మేనిఫెస్టోలో ప్రధానంగా 10 లక్షల ఉద్యోగాలు, రూ.15 లక్షలతో ఆరోగ్య బీమా కవరేజీ వాగ్దానాలతో కూడిన మేనిఫెస్టో మంగళవారం విడుదల చేసింది. ఈ హామీలను 'న్యాయ్ పాత్ర' పేరుతో విడుదల చేశారు.

**కీలక హామీలు ఇవే..**

మిగతా »»2లో



## సమగ్ర కుటుంబ
## సర్వేకు సర్వం సిద్ధం
### - 75 ప్రశ్నలతో క్వశ్చన్ పేపర్ రెడీ



- బుధవారం నుంచి ఇంటింటి సర్వే
- సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై అధ్యయనం
- 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్‌కు బాధ్యత

**శాసనసభ/ హైదరాబాద్ :** రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేకు సర్వం సిద్ధమైంది. 85 వేల మంది సిబ్బంది. బుధవారం నుంచి ఇంటింటి సర్వే చేయనున్నారు. మూడు రోజుల పాటు కుటుంబాలను గుర్తించి ఇంటికి స్టిక్కర్లు అతికిస్తారు. ఈనెల 9 నుంచి 75 ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరిస్తారు. ఈ సర్వే డేటా ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి.బుధవారం నుంచి ఇంటింటి సర్వే : రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి ఇంటింటి సర్వే జరగనుంది. కుటుంబాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల అధ్యయనం ప్రారంభం కానుంది. రాష్ట్ర ప్రణాళిక శాఖ నేతృత్వంలో జరిగే ఈ సర్వే కోసం 85వేల మంది ఎన్యుమరేటర్లు సిద్ధం కాగా ఇందులో దాదాపు 40వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రతి పదిమంది ఎన్యుమరేటర్లకు ఒకరి చొప్పున 8వేల 500 మంది పర్యవేక్షకులను నియమించారు.

మిగతా »»2లో

## బీఆర్ఎస్‌కు మంత్రి శ్రీధర్ బాబు 10 ప్రశ్నలు



- తెలంగాణలో అమరవీరుల సంఖ్యను బీఆర్ఎస్ తగ్గించిందని విమర్శ
- అధికారంలో ఉన్నప్పుడు అమరవీరుల కుటుంబాలను విస్మరించిందని మండిపాటు
- పార్టీని విలీనం చేస్తామని మాట తప్పారన్న శ్రీధర్ బాబు

2

## చంద్రబాబు అధ్యక్షతన 6న ఏపీ కేబినెట్ సమావేశం..
### కీలక అంశాలపై చర్చ

2



## ఇంటింటి సర్వే
## విధుల్లో టీచర్లు...
### సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ



- ఇంటింటి కుటుంబ సర్వే విధుల నుంచి ఎస్జీటీలను మినహాయించాలన్న హరీశ్ రావు
- సర్వేలకు ఎస్జీటీలను ఉపయోగించడం విద్యా హక్కు చట్టం ఉల్లంఘన అని వెల్లడి
- ఈ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తుందన్న హరీశ్ రావు

మిగతా »»2లో

## ఎస్సీ వర్గీకరణపై
### చంద్రబాబుతో మాట్లాడా



**శాసనసభ/ అమరావతి:** ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును మంగళవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు 32 అంశాలపై చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చామన్నారు. వర్గీకరణ సహా వివిధ అంశాలపై గంటపాటు చర్చించామన్నారు. "కూటమి గెలుపులో మా భాగస్వామ్యం ఉందని గుర్తించాలి. తెదేపా, జనసేన, భాజపాతో కలిసి నాలుగో స్తంభంగా మేం పని చేశాం. మాదిగలకు అన్ని చోట్లా భాగస్వామ్యం కల్పించాలనేదే మా లక్ష్యం" అని మందకృష్ణ తెలిపారు.

## కోర్టు తీర్పులను విమర్శించే హక్కు మీడియా కుంది: సుప్రీంకోర్టు




**శాసనసభ / హైదరాబాద్ నవంబర్ 05 :** కోర్టులు ఇచ్చే తీర్పులను నిష్పక్షపాతంగా విమర్శించే హక్కు మీడియాకు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కైన భావ ప్రకటనా స్వేచ్ఛలో ఇది భాగమేనని తెలిపింది.తీర్పులను సహేతుకంగా విమర్శించటం నేరం కాదని,అదొక హక్కని పేర్కొంది.న్యాయమూర్తులతో సహా ఎవరూ లోపరహితులు కాదని,సద్విమర్శలను ప్రోత్సహించాలని తెలిపింది.మాజీ కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి కపిల్ సిబాల్, ప్రముఖ ఆంగ్ల దినపత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా, ఆ పత్రికా విలేకరిలపై దాఖలైన కోర్టు ఉల్లంఘన కేసుపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ తీర్పునిచ్చింది.1995లో న్యాయవాదిగా ఉన్న సిబాల్ న్యాయ వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతి పై టైమ్స్ఆఫ్ఇండియా లో ఒక వ్యాసం రాశారు.దానిపై కోర్టు ఉల్లంఘన కేసు నమోదైంది.ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలును వెల్లడించింది..

## 7 గ్యారంటీలతో జేఎంఎం కూటమి మేనిఫెస్టో విడుదల.. ₹450కే సిలిండర్.. ₹15 లక్షల ఆరోగ్య బీమా..

కీలక హామీలు ఇవే..
రూ.450కే సిలిండర్ ఒక్కో వ్యక్తికి నెలకు 7కేజీల చొప్పన ఆహార ధాన్యాలు 10 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు రూ.15 లక్షల వరకు ఆరోగ్య బీమా వరికి కనీస మద్దతు ధర రూ.2400 నుంచి రూ.3200కి పెంపు మాజ్య సమ్మాన్ యోజన కింద మహిళలకు నెలకు ₹2500 వెనుకబడిన తరగుల వారికి ప్రత్యేక కమిషన్, మైనారిటీల హక్కులకు రక్షణ ఝూరండ్‌లోని 81 సీట్లకు రెండు దఫాలుగా ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 13, 20 తేదీల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెలువడనున్నాయి. ఇప్పటికే భాజపా మేనిఫెస్టో విడుదల చేసింది. గత ఎన్నికల్లో జేఎంఎం 30 స్థానాల్లో గెలవగా.. భాజపా 25, కాంగ్రెస్ 16 సీట్లలో విజయం సాధించాయి. జేఎంఎం, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.

## బీఆర్ఎస్‌కు మంత్రి శ్రీధర్ బాబు 10 ప్రశ్నలు

బీఆర్ఎస్ నేతలకు మంత్రి శ్రీధర్ బాబు పది ప్రశ్నలు సంధించారు. తెలంగాణలో అమరవీరుల కుటుంబాల సంఖ్యను నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం విడతలవారీగా తగ్గించిందని ఆరోపించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఉద్యమంలో బలిదానాలపై నాడు కేసీఆర్ అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. మొత్తం 1,200 మంది బలిదానం చేసుకున్నట్లు సీఎం హోదాలో కేసీఆర్ నాడు చెప్పారన్నారు.కానీ ఆ తర్వాత విడతలవారీగా తగ్గించుకుంటూ వచ్చి అమరవీరుల సంఖ్యను 1,200 నుంచి 585కు తగ్గించారన్నారు. మిగిలిన 615 మంది అమరవీరుల సంఖ్య ఏమైందని ప్రశ్నించారు. అధికార పార్టీపై బీఆర్ఎస్ నేతలు చేసిన విమర్శలు సరికాదన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు.

- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అమరవీరుల కుటుంబాలను ఎందుకు విస్మరించింది?
- బలిదానాలను 1,200 నుంచి 585కు ఎందుకు తగ్గించారు? మిగతా 615 మంది ఏమయ్యారో చెప్పాలి?
- అమరవీరుల కుటుంబాలకు కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?
- అధికారంలోకి వస్తే దళితుడిని సీఎంగా చేస్తానని కేసీఆర్ చెప్పారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు. ఈ హామీలు నెరవేర్చారా?
- సోనియమ్మను పొగిడిన వాళ్లే ఇప్పుడు కించపరచడం లేదా? పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని చెప్పి మాట తప్పింది ఎవరు?
- అధికారంలోకి రాగానే నిరుద్యోగం అనేది లేకుండా చేస్తామని చెప్పి... మోసగించలేదా?
- గ్రూప్-1 పరీక్షలు కూడా సరిగ్గా నిర్వహించని అసమర్థత ఎవరిది? నిరుద్యోగుల ఉసురు పోసుకుంది ?
- డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేసింది ఎవరు? కేజీ టు పీజీ విద్య అమలు చేశారా?
- కేసీఆర్ చెప్పినట్లుగా 16 లక్షలకు కాకపోయినప్పటికీ కనీసం లక్ష ఎకరాలకైనా సాగునీరు అందించారా?
- ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత కేసీఆర్ ఇంటికే పరిమితం కాలేదా? కానీ మా నేత రాహుల్ గాంధీ దేశమంతా తిరుగుతున్నారు. బీఆర్ఎస్ ఉపప్రాంతీయ పార్టీగా మారి ఉనికి కోల్పోతోంది నిజం కాదా?... అంటూ మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు.

## బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్ లో మేధావులు తో కులగణన సదస్సు...

### హాజరైన రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు







**శాసనసభ / హైదరాబాద్ నవంబర్ 05 :** బోయిన్ పల్లి లోని గాంధీ ఐడియాలజీలో కులగణన పై పార్టీ నేతలు, పౌర హక్కుల నేతలు,విద్యావేత్తలు, ప్రొఫెసర్లు,రిటైర్ జడ్జిలు.మేధావులు, ప్రజలకు న్యాయం చేయాలని గొప్ప సంకల్పంతో మేధావులు కుల సంఘాలు,విద్యార్థి సంఘాలతో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్ర నాయకుడు,ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు తో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.రాహుల్ గాంధీ రాక నేపథ్యంలో బేగంపేట విమానాశ్రయం నుండి బోయిన్ పల్లి ఐడియాలజీ సెంటర్ వరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా కులగణన పౌర హక్కులు మేధావులతో సంప్రదింపులు సమావేశంలో ఏఐసీసీ అగ్రనేత,ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ టైటానిక్ పడవ ను తయారు చేసిన వాళ్ళు ఈ పడవ ప్రపంచంలోనే అత్యంత పెద్దది..ఇది ఎన్నటికీ మునిగిపోదు అనుకున్నారు.కానీ సముద్రంలో ఒక మంచు కొండను ఢీ కొని 20 నిమిషాలలలో మునిగిపోయింది. ఎందుకు అంటే సముద్రంలో ఆ మంచు కొండ 10 శాతం మాత్రమే బయటకు కనిపించింది. మిగతా అంత లోతుగా ఉండి బయటకు కనిపించిందు అది తెలియక ఆ పడవ కుప్ప కూలింది..అలాగే నేడు సమాజంలో కుల వివక్ష కూడా లోతుగా బలంగా ఉంది.దేశంలో కుల వివక్ష అనుభవించే వాళ్లకు ఆ బాధ తెలుస్తుంది. మేము దేశంలో కుల వివక్ష అనే వ్యాధి గురించి తెలుసుకునేందుకు పరీక్షలు చేయాలని అనుకుంటున్నాం.అందుకే కులగణనఅనేది అత్యంత కీలకమైంది. కులగణన చేస్తే ఏ కులం వాళ్ళు ఎంత మంది ఉన్నారు.ఎవరు పేదలు, ఎవరికి ఏముంది అని తెలుసుకోవాలి.ఏదైనా వ్యాధి తెలియాలంటే ఎక్స్ రే చేయాలి కదాఅని అన్నారు.మేము కులగణన చేస్తం ఎవరికి ఏముందో తెలుసుకుందాం..? అంటే ప్రధాని.మోడీ ఎందుకు అడ్డగా మాట్లాడుతున్నారు.మేము దేశాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తున్నాం అంటున్నారు.రిజర్వేషన్ పై 50 శాతం పరిమితిని ఎత్తేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ఈ కులగణన దేశానికి ఆదర్శంగా నిలవాలి అన్నారు.దేశంలో సంపదను ఎవరి వాటా వారికి ఇవ్వడం దేశాన్ని చీల్చడమా.మేము దేశవ్యాప్తంగా కుల ఘనన చేసి వారి జనాభా తగ్గట్టు రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించాం.తెలంగాణ లో కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం అభినందనీయం.తెలంగాణ కుల గణన చేపట్టడానికి ప్రశ్నలు అధికారులు తయారు చేయవద్దు.ప్రజల నుంచి వారి ఆలోచినలకు అనుగుణంగా ప్రశ్నలు తయారు చేయాలి. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది.దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ప్రపంచంలో మన దేశంలో కుల వివక్ష ఉందని సర్వేల్లో చెప్పారు.సెప్టెంబర్ 6 నుంచి 18 వరకు జరగబోయే కులగణన పై కులగణన అభిప్రాయ సేకరణ,మార్పులు,చేర్పులు,సలహా,సూచనలు సేకరించిన రాహుల్ గాంధీ.వివక్ష తొలగించి అందరికి సమానంగా జాతి సంపద అందించేందుకు కృషి చేస్తా,అని రాహుల్ గాంధీ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అన్ని సంఘాల అభిప్రాయాల మేరకు కులగణన ను చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో విక్రమార్క,దీపాదాస్ మున్షీ, పిసిసి అధ్యక్షుడు బి మహేష్ కుమార్, ప్రభుత్వ సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, డి.శ్రీధర్ బాబు, వి.హనుమంతరావు, బండి రమేష్,బొల్లి కిషన్,వెన్నెల, ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు సుమారుగా 400 మంది ప్రతినిధులు పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## గంజాయి సాగు చేసిన వ్యక్తికి ఐదేళ్లు జైలు శిక్ష..



**శాసనసభ / హైదరాబాద్ :** పంటలు సాగు చేయాల్సిన చోట గంజాయి మొక్కలు సాగు చేశాడు. పంటలు సాగు చేస్తే వచ్చే దిగుబడి అమ్మకాలకు పదో పరక వస్తుందని భావించిన మాసుల గౌస్ షోద్దీన్ గంజాయి మొక్కలను సాగు చేసి అమ్మకాలు చేపడితే లక్షలు గడించాలని ఆశపడి ఎక్సైజ్ పోలీసులకు గంజాయి మొక్కలతో గౌసోద్దీన్ పట్టుబడ్డాడు.ఐదేళ్లపాటు కోర్టుల చుట్టూ తిరిగి తిరిగి చివరకు జిల్లా న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుకు బోరు మన్నాడు. మంగళవారం సంగారెడ్డి జిల్లా అడిషనల్ జిల్లా న్యాయమూర్తి గౌసోద్దీన్ కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 25000 జరిమానా విధిస్తున్నట్లు తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళితే%ా% మాసుల గౌస్ సొద్దిన్ అనే వ్యక్తి తనకున్న భూమిలో పంట సాగుకు బదులు 39 గంజాయి మొక్కలను సాగు చేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిఐ మధుబాబు ఎస్ఐ నాగేందర్ లు సిబ్బంది కలిసి 2019 ఏప్రిల్ 2న గంజాయి మొక్కలపై దాడులు నిర్వహించి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం తక్కడుపల్లి గ్రామంలో ఈ ఘటన 2019లో చోటు చేసుకుంది. మంగళవారం సంగారెడ్డి అడిషనల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిందితుడు గౌసోద్దీన్ కు శిక్ష విధించడంతో సంగారెడ్డి ఎక్సైజ్ సీఐ నజీర్ పాషా శిక్ష పడిన వ్యక్తిని జైలుకు తరలించారు. గంజాయి సాగులో నిందితుడికి శిక్ష పడేలా చర్యలు చేపట్టినటువంటి సీఐ మధుబాబును, ప్రస్తుత సీఐ నజీర్ పాషాను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి, మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

( మొదటి పేజీ తరువాయి )

## చంద్రబాబు అధ్యక్షతన 6న ఏపీ కేబినెట్ సమావేశం.. కీలక అంశాలపై చర్చ

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982 బిల్లు ప్రతిపాదనపై మంత్రి వర్గం చర్చించనుంది.భూసేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా భూ ఆక్రమణల్లో కేసుల నమోదుకు ఇబ్బందులు వస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వైకాపా ప్రభుత్వ హయాంలో లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు కూటమి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి అందుతున్న ఫిర్యాదుల్లో 80 శాతం భూ ఆక్రమణలపైనే ఉన్నాయి. ప్రస్తుత చట్టంతో అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు ఇబ్బందులు ఉన్నాయని.. దీని స్థానంలో కొత్త చట్టం తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే భూసేకరణ చట్టం 1982ను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిబిషన్ బిల్లు 2024ను తీసుకువచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై మంత్రివర్గంలో చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉంది.నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించే అంశం కేబినెట్ భేటీలో చర్చకు రానుంది. వైకాపా హయాంలోని నామినేటెడ్ పదవుల కేటాయింపు చట్టం 2019ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి అనుబంధంగా ఇచ్చిన జీవో 77ను రద్దు చేస్తూ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. 2017లో చేసిన స్మార్ట్ పల్స్ సర్వే నివేదికను నామినేటెడ్ పోస్టుల నియామకానికి ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త క్రీడా విధానం, డ్రోన్, సెమీకండక్టర్, డేటా సెంటర్ పాలసీల రూపకల్పనపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంపు, ఒలింపిక్స్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాన్ని రూ.7 కోట్లకు పెంపు అంశాలపై కేబినెట్‌లో చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వచ్చే ఏడాది జనవరి నుంచి తెలంగాణవ్యాప్తంగా రేషన్ కార్డు ఉన్న వారందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇది దేశ చరిత్రలో ఓ మైలురాయి అన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.దాన్యం సేకరణ కేంద్రాల్లో ఎలాంటి గందరగోళం ఉత్పన్నం కాకుండా... రైతులకు మద్దతివ్వడానికి ప్రజాప్రతినిధులు క్షేత్ర పర్యటనలు నిర్వహించాలన్నారు. సన్న ధాన్యంపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడం చారిత్రాత్మకమన్నారు. ధాన్యం సేకరణను విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులను కోరారు. ఈరోజు సాయంత్రం ఆయన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడమే మా కర్తవ్యం: రేవంత్ రెడ్డి

కులగణనపై పౌర సమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ హైదరాబాద్ రావడం గొప్ప విషయమన్నారు.సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనకు కులగణన సర్వే కీలకమన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు.బోయిన్‌పల్లి గాంధీ తత్వ చింతన కేంద్రంలో కులగణనపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మేధావులు, బీసీ సంఘాలతో రాహుల్ ముఖాముఖిగా మాట్లాడారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు."దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పాను. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తాం" అని రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నుంచి కులగణన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలకు సర్కార్ ఒంటిపూట బడులను ప్రకటించింది.

## ఇంటింటి సర్వే విధుల్లో టీచర్లు... సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ

ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు విద్యార్థులు, టీచర్లకు శాపాలుగా మారుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఇంటింటి కుటుంబ సర్వేలకు టీచర్లను ఉపయోగించవద్దని సూచించారు. ఈ మేరకు ఆయన సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఇంటింటి కుటుంబ సర్వే విధుల నుంచి ఎస్జీటీలను మినహాయించాలన్నారు.సర్వేలకు ఎస్జీటీలను ఉపయోగించడం అంటే విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించడమే అన్నారు. సర్వేకు ఎస్జీటీలు, హెడ్ మాస్టర్‌లను భాగం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. ఇది నిబంధనలకు విరుద్ధమన్నారు. సర్వేలకు టీచర్లను వినియోగించి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.36,559 ఎస్జీటీలను, 3,414 మంది ప్రధానోపాధ్యాయులను ఈ సర్వేలో భాగం చేస్తూ నవంబర్ 1న విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధమన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకే పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తోందన్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం, ఉపాధ్యాయులను జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయ విధులు, పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబంధించిన విధులకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేస్తోందన్నారు.ఇవి కాకుండా మరే ఇతర పనులకు వినియోగించకూడదని విద్యా హక్కు చట్టం చెబుతోందన్నారు. ఈ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుకోవడం విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికే వస్తుందన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం - 75 ప్రశ్నలతో క్వశ్చన్ పేపర్ రెడీ

ఈనెల 8వరకు ముందుగా కుటుంబాలను గుర్తించి ఇంటింటికి స్టిక్కర్లు వేస్తారు. రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 83 లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఆ తర్వాత కుటుంబాలు పెరిగినందున ఈ మూడు రోజుల పాటు వాస్తవ సంఖ్యను గుర్తిస్తారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్‌కు బాధ్యత అప్పగించారు. ఇప్పటికే ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వగా ప్రశ్నావళితో పాటు ప్యాడ్,పెన్ను, పెన్సిల్ వంటి స్టేషనరీ అందజేశారు.కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారం : ఈనెల 9 నుంచి పూర్తిస్థాయి సర్వే ప్రారంభం కానుంది. గుర్తించిన కుటుంబాల నుంచి ఎన్యుమరేటర్లు పూర్తి వివరాలు సేకరిస్తారు. ప్రధాన ప్రశ్నలు 56, ఉపప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి మొబైల్ నంబరు సేకరిస్తారు. కులంతో పాటు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుంటారు. కుటుంబ సభ్యుల వారీగా విద్య, చదివిన మాధ్యమం, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం తెలుసుకుంటారు. కుటుంబానికి ఉన్న భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తుల వివరాలు సేకరిస్తారు. ఇప్పటి వరకు విద్య, ఉద్యోగాల్లో పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు.గత ఐదేళ్లుగా పొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, తీసుకున్న రుణాలు, వాటిని దేని కోసం ఉపయోగించారన్న అంశాలు సైతం అడుగుతారు. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజాప్రతినిధులుగా, లేదా నామినేటెట్ పదవులు, ఎన్జీవోల్లో సభ్యత్వం వంటి అంశాలు నమోదు చేయనున్నారు. విదేశాలు లేదా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారా అనే అంశాలపై కూడా అధ్యయనం జరగనుంది. సొంత ఇళ్లా అద్దెకు ఉంటున్నారా ఇంట్లో ఫ్రిజ్, కారు, ద్విచక్రవాహనం, కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ వంటివి ఉన్నాయా అనే వివరాలు అడిగి ఫారంలో నింపుతారు.ఈ సమాచారాన్ని ఏవిధంగా ఉపయోగిస్తారంటే? : ప్రజల నుంచి సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచాలని ఎన్యుమరేటర్లకు ప్రభుత్వం స్పష్టం చేసింది. వివరాలన్నీ ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ప్రణాళిక శాఖకు పంపిస్తారు. ఈనెలాఖరు వరకు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు, రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేసేలా ఈ డేటాను వినియోగించుకోనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎంత ఉండాలో ఈ డేటా ఆధారంగానే ఖరారు చేయనున్నారు.

శాసనసభ

బుధవారం 06 నవంబర్ - 2024

# భారత్ తో పోలిస్తే అమెరికాలో ఓట్ల లెక్కింపు ఆలస్యం ఎందుకో తెలుసా ?




శాసనసభ / హైదరాబాద్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఇవాళ ప్రారంభమైంది. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కూ, డెమోక్రాట్ అభ్యర్థి కమలా హ్యారిస్ కు మధ్య జరుగుతున్న ఈ భీకర పోరు ఫలితం రేపు, ఎల్లుండిలో తేలబోతోంది.భారత కాలమానం ప్రకారం ఇవాళ సాయంత్రం మొదలైన పోలింగ్ రేపు ఉదయం వరకూ సాగనుంది.అది పూర్తి కాగానే ఓట్ల లెక్కింపు కూడా ప్రారంభమవుతుంది. అయితే వివిధ కారణాల వల్ల భారత్ తో పోలిస్తే అమెరికా ఎన్నికల ఫలితాలు ఆలస్యమవుతుంటాయి. అవేంటో చూద్దాం..భారత కాలమానం ప్రకారం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రక్రియ రేపు ఉదయం ముగియనుంది. అయితే ఓట్ల లెక్కింపుకు వచ్చే సరికి మాత్రం అమెరికాలో రాష్ట్రాల వారీగా పలు నిబంధనలు ఉన్నాయి. ముఖ్యంగా అధ్యక్ష ఎన్నికల విజేతను తేల్చే స్వింగ్ రాష్ట్రాల్లో ఉన్న ఈ ప్రత్యేక నిబంధనలు కౌంటింగ్ వేగంపై కచ్చితంగా ప్రభావం చూపుతాయి. దీంతో అధ్యక్ష ఎన్నికల ఫలితాలు ఒక్కో రాష్ట్రం నుంచి ఒక్కో సమయంలో వెల్లడవుతాయి.భారత్ లో దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక ఎన్నికలు వివిధ దశల్లో జరిగినా ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి మాత్రం ఒకేసారి జరుగుతుంది. దీంతో ఫలితాలు కౌంటింగ్ మొదలైన కొన్ని గంటల్లోనే విడుదలవుతాయి. కానీ అమెరికాలో మాత్రం పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉంటాయి. వివిధ రాష్ట్రాల్లో ఉన్న నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు జరగడంతో పాటు వివిధ సమయాల్లో విజేతల ప్రకటన చేస్తారు. ఇందులో తిరిగి ఓడిన వాళ్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తే న్యాయపోరాటం చేయాల్సి ఉంటుంది. అక్కడ కోర్టుల్లో వెంటనే విచారణ జరిపి క్లియరెన్స్ ఇస్తారు. అయితే ఈ ప్రక్రియ ఏదో విధంగా ఫలితాలపై ప్రభావం చూపుతుంది.

# శరద్ పవార్ సంచలన ప్రకటన..ఎన్నికల్లో పోటీకి దూరం



శాసనసభ / హైదరాబాద్ : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత శరద్ పవార్ సంచలన ప్రకటన చేశారు. ఇక మీద తాను ఏ ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. అయితే ఇదే సమయంలో పార్టీ పటిష్టత కోసం పని చేస్తానని ఆయన తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శరద్ పవార్ మంగళవారం బారామతి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడకి వచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తన రాజ్యసభ పదవీకాలం ఇంకా ఏడాదిన్నర ఉందని, ఇది ముగిసిన తర్వాత మరో సారి సభకు వెళ్లాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకుంటానని చెప్పారు.లోక్ సభకు మాత్రం పోటీ చేయబోనని తేల్చి చెప్పారు. నేను ఇక ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయదలచుకోలేదు. కొత్త తరం ముందుకు రావాలి. ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికల్లో పోటీ చేశా. నాకు అధికారం అక్కర్లేదు. ఇప్పటి వరకు 14 సార్లు పోటీ చేసినా ఒక్కసారి కూడా ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టలేదని తెలిపారు.సమాజం కోసం మాత్రమే పని చేయాలనుకుంటున్నా అని ఆయన చెప్పుకొచ్చారు.30 ఏళు పనిచేసే నాయకత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం ఉత్కంఠగా కొనసాగుతున్న సమయంలో శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.ఆయన ఎన్నికలకు దూరంగా ఉండటం ఎన్సీపీకి కొంత నష్టమే అని చెప్పాలి. అయితే ఆయన పార్టీ వ్యవహారాలను చూసుకుంటానని చెప్పడంతో ఆయన ఇప్పట్లో రాజకీయాల నుంచి రిటైర్మెంట్ అయ్యే ఆలోచనలో లేరని అర్థం అవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలకు ఏ కూటమికి పట్ట కడతారో అని దేశమంతా ఆతృతుగా ఎదురు చూస్తోంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరగనుండగా, మొత్తం 288 నియోజకవర్గాలకు నవంబర్ 23న కౌంటింగ్ జరగనుంది.

# ఆటోలో ధర్నా స్థలానికి కేటీఆర్.. డ్రైవర్లకు మద్దతు



శాసనసభ / హైదరాబాద్: ఉచిత బస్సు సర్వీసుతో తాము దారుణంగా నష్టపోయామంటూ ఆటో డ్రైవర్లు చేస్తున్న నిరసనలకు మద్దతు తెలిపేందుకు ఇందిరాపార్క్ చేరుకున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్.ధర్నా స్థలానికి స్వయంగా ఆటోలో చేరుకున్న కేటీఆర్.. ఆటో డ్రైవర్లకు మద్దతు ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా దాదాపు 2లక్షల మంది ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని, గతంలో ఆటో నడిపితే రోజుకు రూ.1000 రూపాయలు వచ్చేవని, కానీ ఇప్పుడు మహాలక్ష్మీ స్కీమ్ ఉచిత బస్సు స్కీమ్ ప్రభావం వల్ల రూ.500 కూడా రావడం లేదని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.12వేలు ఇస్తామన్నారని, ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఈ ఆయిల్ రోజూ ఒక స్పూన్ తాగితే మీ ఆరోగ్యంలో మిరాకిల్స్ గ్యారెంటీ!

మన శరీరానికి ఆరోగ్యాన్ని అందించడంలో నూనెలకు ఉండే పాత్ర ఎనలేనిది. కొన్ని రకాల నూనెలను మనం తీసుకునే విధానం బట్టి అవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి.మనం నిత్యం ఇళ్లల్లో ఉపయోగించే నూనెలలో అత్యంత ముఖ్యమైనది మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే నూనె కొబ్బరి నూనె. ఇక కొబ్బరి నూనె యొక్క ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

**ఒక్క స్పూన్ కొబ్బరి నూనె తాగితే మూడ్ ఎలా ఉంటుందంటే**

ప్రతిరోజు మనం ఒక్క స్పూన్ కొబ్బరి నూనె తాగితే దానివల్ల బోలెడు బెనిఫిట్స్ ఉన్నాయని చెబుతున్నారు అవేమిటో తెలుసుకుందాం.ప్రతిరోజు ఒక్క స్పూన్ కొబ్బరి నూనె తాగితే వారు ఉత్సాహంగా ఉంటారు. కొబ్బరినూనెలో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ మనల్ని మంచి మూడ్లో ఉండేలా చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**కొబ్బరినూనె తో కొలెస్ట్రాల్ కు చెక్**

కొబ్బరి నూనె మన థైరాయిడ్ గ్రంధి పనితీరును మెరుగుపరుస్తుందని దీనిలో మీడియం చైన్ ఫ్యాటీ ఆసిడ్స్ కడుపులో సులువుగా అరిగిపోయి వేగంగా శక్తిని ఇస్తాయని చెబుతున్నారు. కొబ్బరి నూనెను నిత్యం ఒక స్పూన్ తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయని, మన జీవ క్రియ మరింత వేగవంతం అవుతుందని చెబుతున్నారు.

**కొబ్బరి నూనెతో ఈ ప్రయోజనాలు**

ఎవరైతే ప్రతిరోజూ ఒక స్పూన్ కొబ్బరి నూనెను తీసుకుంటారో వారి చర్మానికి తగినంత తేమ అందుతుందని, చర్మం పొడి బారే సమస్య తగ్గుతుందని చెబుతున్నారు. చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుందని చెబుతున్నారు. ఇక కొబ్బరి నూనెలో ఉండే యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్ గుణాలు



మన రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయని సూచిస్తున్నారు. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు దూరం అవుతాయని, మన జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా మారుతుందని చెబుతున్నారు.

**జుట్టుకి, చర్మానికి కొబ్బరినూనె మేలు**

అంతే కాదు కొబ్బరి నూనె మన జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుందని చెబుతున్నారు. కొబ్బరి నూనెను తీసుకోవడం వల్ల మన శరీరం నునుపుదనాన్ని సంతరించుకుంటుందని చెబుతున్నారు. కొబ్బరి నూనెను ఆయిల్ పుల్లింగ్ చేయడం వల్ల మన నోటి ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతున్నారు.

**బరువుకు చెక్, ఇంకా ఎన్నో బెనిఫిట్స్**

కొబ్బరి నూనెతో ఆరోగ్యం , అందం రెండు పెరుగుతాయని చెబుతున్నారు. కొబ్బరి నూనె తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్లో ఉండి బరువు తగ్గుతారని చెబుతున్నారు. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, చర్మంపై ముడతలు పోతాయని, ఎముకలు దృఢంగా మారుతాయి అని చెబుతున్నారు. ఆస్టియోపోరోసిస్ సమస్యలు తగ్గుతాయని చెబుతున్నారు. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగించే కొబ్బరి నూనెను నిత్యం ఒక చెంచా తీసుకుంటే పోయేదేముంది.

# వరికి రూ.500 బోనస్.. సాఫీగా ధాన్యం కొనుగోళ్లు.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

శాసనసభ / హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్ను ప్రత్యేక అధికారిగా నియమించిందని అన్నారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.

**జిల్లాలు- ప్రత్యేకాధికారులు:**

ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల- కృష్ణ ఆదిత్య

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా - ఆర్వీ కర్ణన్

నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట- అనితా రామచంద్రన్

నిజామాబాద్, కామారెడ్డి- డా. ఏ.శరత్

రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి-డి. దివ్య

మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నాగర్కర్నూల్ -రవి

వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్- టి. వినయ కృష్ణా రెడ్డి



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట- హరిచందన దాసరి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం -కె. సురేంద్ర మోహన్

వరికి రూ.500 బోనస్.. కాగా, ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా వరికి రూ. 500 బోనస్ ఈ సీజన్ నుంచే ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. బోనస్ ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసింది. వరి ధాన్యం సన్నాల్లోని 33 రకాలకు రూ. 500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. వరి ధాన్యం గింజ పొడువు, వెడల్పు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? అనేది కొనుగోళ్ల సమయంలో తెలుసుకోనున్నారు. అందుకు ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద మైక్రో మీటర్లను అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. గింజ పొడవు 6 మిల్లీ మీటర్ల కంటే తక్కువ.. వెడల్పు 2 మిల్లీమీటర్ల కంటే ఎక్కువ కాకుండా ఉండాలని ప్రభుత్వం వెల్లడించిన మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ధాన్యం తేమ 17 శాతానికి మించనప్పుడు మాత్రమే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.500 బోనస్ వర్తింపజేయనున్నారు.

# చికెన్ బిర్యానీ తిని యువతి మృతి.. 20 మందికి తీవ్ర అస్వస్థత..



శాసనసభ / హైదరాబాద్ : ఇటీవలే హైదరాబాద్లోని నందినగర్ పరిధిలో నిర్వహించిన వీక్లీ మార్కెట్లో మోమోస్ తిని ఓ మహిళా చనిపోగా.. సుమారు 50 మంది అస్వస్థతకు గురైన విషయం మర్చిపోక ముందే..మరో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. నిర్మల్ జిల్లా కేంద్రంలో.. చికెన్ బిర్యానీ తిని ఓ యువతి ప్రాణాలు వదలగా.. సుమారు 20 మంది అస్వస్థతకు గురవటం ప్రస్తుతం ఆందోళనకరంగా మారింది. బోథ్ మండల కేంద్రంలోని సెయింట్ థామస్ స్కూల్ సిబ్బంది అంతా కలిసి.. నిర్మల్లోని గ్రిల్ నైన్ హోటల్లో భోజనం చేశారు. కాగా.. చికెన్ బిర్యానీ తిన్న.. బైగా అనే యువతి తీవ్ర అస్వస్థతకు లోనైంది. దీంతో.. హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనపై యువతి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఇదే హోటల్లో సోమవారం (నవంబర్ 04)న రాత్రి భోజనం చేసిన 20 మంది కూడా అస్వస్థతకు లోనయ్యారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మారినట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై అధికారులకు ఫిర్యాదు చేయగా.. వెంటనే రంగంలోకి దిగి.. ఆ హోటల్ను తనిఖీ చేసి అధికారులు సీజ్ చేశారు.ఈ హోటల్లో మండీ బిర్యానీ తిన్న పలువురికి కూడా ఫుడ్ పాయిజన్ అయి చికిత్స పొందుతున్నారు. గ్రిల్ హోటల్లో ఆదివారం రాత్రి ఖానాపూర్కు చెందిన కొందరు యువకులతో పాటు నిర్మల్కు చెందిన అస్లాం, హుస్సేన్, షేక్ బాబా, షేక్ జాకీర్, సైఫ్ మండీ చికెన్ బిర్యానీ తిన్నారు. కాగా.. ఈ మండీ బిర్యనీ తిన్న 13 మందికి వాంతులు, విరేచనాలు కావడంతో వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిలో కొందరు సోమవారం మధ్యాహ్నం కోలుకోగా.. ఇంకో ఆరుగురు చికిత్స పొందుతున్నారు. చికెన్ బిర్యానీ తినడంతోనే ఫుడ్ పాయిజన్ అయినట్టు బాధితులు, వైద్య సిబ్బంది స్పష్టం చేశారు.కోడిగుడ్డు గొంతులో ఇరుక్కుని.. మరోవైపు.. నాగర్ కర్నూల్ జిల్లాలో కోడిగుడ్డు గొంతులో ఇరుక్కుని ఓ వృద్ధులు ప్రాణాలు విడిచిన ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. బిజినేపల్లి మండలం నందివడ్డేమాన్ గ్రామానికి చెందిన తిరుపతయ్య(60) ఆదివారం (నంబర్ 3న) లింగాలలో ఉన్న తన బంధువు ఇంటికి వెళ్లాడు. అక్కడి నుంచి అప్పాయిపల్లిలో ఉన్న మరో బంధువు ఇంటికి వెళ్లేందుకు లింగాల బస్టాండ్కు చేరుకున్నాడు. ఆకలిగా అనిపించటంతో అక్కడే ఉన్న బజ్జీల బండి వద్ద ఎగ్ బజ్జీ కొనుకున్నాడు. అది తింటుండగా.. అనుకోకుండా గుడ్డు గొంతులో ఇరుక్కోవటంతో.. ఊపిరాడక తిరుపతయ్య అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు.

# సర్పంచ్ ఎన్నికలకు సర్కార్ రెడీ.. బీసీ రిజర్వేషన్లకు డెడికేటెడ్ కమిషన్, ఎలక్షన్ ఎప్పుడంటే..?



శాసనసభ / హైదరాబాద్ : స్థానిక సంస్థల (సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ) బీసీ రిజర్వేషన్లకు న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా.. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేశారు. దీనికి ఛైర్మన్గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావును నియమించారు. కమిషన్ కార్యదర్శిగా బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి.సైదులు వ్యవహరించనున్నట్లు చెప్పారు.తెలంగాణలోని స్థానిక సంస్థల్లో బీసీల వెనకబాటుతనం, స్వభావం, చిక్కులపై లోతైన సమకాలీన అధ్యయనం చేయాలని ప్రభుత్వం కమిషన్కు సూచించింది. రాజ్యాంగంలోని నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పు, మార్గదర్శకాలకు లోబడి స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్లను ప్రతిపాదించాలని రేవంత్ సర్కార్ కమిషన్కు నెల రోజుల్లో సమగ్ర నివేదికను అందించాలని కోరుతూ ఉత్తర్వులు జారీ చేశారు. అవసరమైన సిబ్బంది నియామకం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పింది. నివేదిక రూపకల్పనకు... గత, ప్రస్తుత బీసీ కమిషన్ సమీకరించిన డేటాను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది.ఇక డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటుతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ ఏడాది చివర్లో అంటే డిసెంబర్లో చివరి మాసంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల కీలక ప్రకటన చేశారు. సంక్రాంతిలోపు గ్రామాల్లో సర్పంచ్లు కొలువుదీరుతారని చెప్పారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ చివరి వారంలో లేదా జనవరి మొదట్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇక న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అమలయ్యేందుకు వీలుగా డెడికేటెడ్ కమిషన్ను ఏర్పాటు చేసినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంఘాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంఘం జాతీయ్ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, ఆ ప్రక్రియలోనే డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు.

# దూసుకురానున్న 'హైడ్రా' బుల్డోజర్లు .. నెక్ట్స్ ఫోకస్ ఆ ఏరియాపైనే



శాసనసభ / హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోన్న సంగతి తెలిసిందే. గ్రేటర్ పరిధిలోని చెరువుల, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, నాలాలు కబ్జా చేసి నిర్మించి అక్రమ కట్టడాలను నేలమట్టం చేస్తోంది.గత మూడు నెలల కాలంలో వందల నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చేసారు. రాజకీయ ఒత్తిళ్లకు ఏమాత్రం ఆస్కారం లేకుండా సైలెంట్గా తన పని తాను చేసుకుపోయింది. అయితే హైడ్రా కూల్చివేతలపై కొ న్ని వర్గాల నుంచి వ్యతిరేకత, హైడ్రా చట్టబద్ధతపై హైకోర్టు ప్రశ్నించిన నేపథ్యంలో గత కొన్ని రోజులుగా హైడ్రా కూల్చివేతలకు బ్రేక్ ఇచ్చారు.అయితే ఇటీవల హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ.. ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురాగా గవర్నర్ ఆమోద ముద్ర వేయటంతో హైడ్రాకు హై పవర్స్ వచ్చినట్లయింది. ఈ నేపథ్యంలో హైడ్రా బుల్డోజర్లు దూసుకొచ్చేందుకు సిద్ధమయ్యాయి. తాజాగా హైడ్రా అధికారులు హిమాయత్ సాగర్ ప్రాంతంపై ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. హిమాయత్ సాగర్ జలాశయం బఫర్ జోన్, ఎఫ్టీఎల్ గుర్తించేందుకు చర్యలు ముమ్మరం చేశారు.ఈ మేరకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ఆధారంగా సర్వే చేయాలని హైడ్రా నిర్ణయించింది. 2010 నుంచి 2024 వరకు హిమాయత్ సాగర్ పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తోంది. అక్కడ భారీ ఎత్తున బిల్డింగులు నిర్మించటంతో వాటిపై ఫోకస్ పెట్టారు. హిమాయత్ సాగర్ సర్వే పూర్తి అయిన వెంటనే అక్రమ కట్టడాలను నేలమట్టం చేయనున్నట్లు తెలుస్తోంది.అనంతరం ఉస్మాన్ సాగర్పై దృష్టి పెట్టేలా హైడ్రా అధికారులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. రెండో విడతగా ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 549 చెరువులకు హైడ్రా సర్వే చేపట్టనుంది. అందుకు అనుగుణంగా ఎఫ్టీఎల్, బఫర్ జోన్ గుర్తించేందుకు 411 చెరువులకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ సైతం జారీ చేశారు. ప్రతి చెరువుకు జియో ట్యాగింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. చెరువులు, కుంటలను ఎవరూ ఆక్రమించకుండా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పక్కాగా లెక్కలు సిద్ధం చేస్తున్నారు. డిజిటల్ సర్వేల సహాయంతో చెరువుల విస్తీర్ణాన్ని, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ను డిసైడ్ చేస్తున్నారు. వాటికి జియో ట్యాగింగ్ చేసి హెచ్ఎండీఏ వెబ్సైట్లో అప్లోడ్ చేస్తున్నారు.

# మదర్సాలు డిగ్రీలు ఇవ్వడం రాజ్యాంగవిరుద్ధం: సుప్రీంకోర్టు



శాసనసభ / హైదరాబాద్: చట్టానికి అనుకూలంగా తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు ఒక విషయంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఫాజిల్, కామిల్ కింద డిగ్రీలు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది.ఇవి యూజి నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని, పరస్పర విరుద్ధ ప్రయోజనాల కిందకు వస్తాయని వెల్లడించింది. మైనారిటీ స్టూడెంట్స్ బయటకెళ్లి గౌరవంగా బతికేలా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపింది. ఈ చట్టాన్ని 2004లో ములాయం సింగ్ యాదవ్ తెచ్చారు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక



## 'గేమ్ ఛేంజర్'..ఈవెంట్స్..ఎక్కడెక్కడంటే?



రామ్ చరణ్ (Ram Charan) హీరోగా దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మూవీ 'గేమ్ ఛేంజర్' (Game Changer).వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 10న సినిమాని విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు వేడుకలు ఎప్పుడు?ఎక్కడ? నిర్వహించాలనుకుంటున్నారో నిర్మాత దిల్ రాజు (Dil Raju) వెల్లడించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఈ నెల 9న లఖ్‌నవూలో టీజర్ లాంచ్ ఈవెంట్ (Game Changer Teaser Launch Event), తర్వాత యూఎస్, చెన్నైలో వేడుకలు, 2025 జనవరి మొదటి వారంలో తెలుగు రాష్ట్రాల్లో ఈవెంట్‌కు ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు.21 ఏళ్ల ప్రయాణం.. 50వ చిత్రం: దిల్ రాజు"నా 21 ఏళ్ల సినీ ప్రయాణంలో 'గేమ్ ఛేంజర్' 50వ చిత్రం. 3 ఏళ్ల క్రితం శంకర్ ఈ సినిమా కాన్సెప్ట్ చెప్పారు. ఆసక్తి కలిగింది. నిర్మాత ఆదిత్య రామ్ నా స్నేహితుడు. ఆయన నాలుగు తెలుగు సినిమాలు ప్రొడ్యూస్ చేశారు. వ్యాపారం నిమిత్తం చెన్నైలో బిజీ అయ్యారు. 'గేమ్ ఛేంజర్'లో భాగం కావాలని అడగ్గానే ఆయన ఓకే అన్నారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్, ఆదిత్య రామ్ మూవీస్ సంస్థలు ఈ ఒక్క సినిమానే కాదు మరిన్ని చిత్రాలకు కలిసి పని చేస్తాయి" అని దిల్ రాజు తెలిపారు.

## సాయిపల్లవి 'క్వీన్ ఆఫ్ బాక్సాఫీస్'.. 'తండేల్' విడుదల తేదీపై క్లారిటీ..




నాగ చైతన్య మాట్లాడుతూ.. 'నా కెరీర్‌లో ఇప్పటి వరకు రిలీజ్ డేట్‌ను ముందుగా అనుకొని..దాన్ని బట్టి సినిమా పూర్తిచేసేవాడిని. దాని వల్ల తప్పులు జరిగేవి. సినిమా మొత్తం పూర్తయ్యాక రిలీజ్ డేట్ చెబితే బాగుండేదని అనుకునేవాడిని. ఈ చిత్రంతో అది నెరవేరింది. అల్లు అరవింద్ కూడా ఇలానే ఆలోచించారు. చాలా ఆనందించాను. ఇది గొప్ప చిత్రం. శ్రీకాకుళంలో కొందరు మత్స్యకారుల జీవితం. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ చేసినా అది పండగే అవుతుంది. మంచి సినిమాతో మీ ముందుకు వస్తున్నందుకు ఆనందంగా ఉన్నాం. గీతా ఆర్ట్స్‌లో ఈ స్టోరీ లైన్ గురించి వినగానే నాకు చేయాలని అనిపించింది. నేను చేస్తానని బన్నివాసుని అడిగాను. పాత్ర గురించి తెలుసుకోవాలని శ్రీకాకుళం వెళ్లి మత్స్యకారులతో గడిపాం. నన్ను తెరపై బాగా చూపించాలని చందూ కష్టపడ్డారు. ఆయన నాకు మంచి స్నేహితుడితో సమానం. సాయి పల్లవితో డ్యాన్స్ చేయడం చాలా కష్టం. ఆమె క్వీన్ ఆఫ్ బాక్సాఫీస్' అని ప్రశంసించారు.'తెలుగు ప్రేక్షకులు అందరికీ థ్యాంక్స్. 'అమరన్'ను ఊహించని విధంగా ఆదరించారు. నన్ను అల్లు అరవింద్ గారు ఎప్పుడూ కుమార్తెగా భావిస్తారు. 'తండేల్' రియల్ లైఫ్ స్టోరీ. ఈ సినిమా విడుదల విషయంలో నిర్మాతలు ఎప్పుడూ ఒత్తిడి చేయలేదు. టీమ్ అంతా ఎంతో కష్టపడింది. నాగ చైతన్య సంవత్సరం నుంచి ఈ ప్రాజెక్ట్‌లోనే బిజీగా ఉన్నారు. మరో ప్రాజెక్ట్ గురించి కూడా ఆలోచించలేదు. ఇలాంటి నటుడిని నేను ఇప్పటి వరకు చూడలేదు ' అని సాయిపల్లవి అన్నారు.'నాగచైతన్య అభిమానులు ఈ సినిమా విడుదల తేదీ గురించి చెప్పాలని ఎన్నో మెసేజ్‌లు పెడుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి మెసేజ్‌ను చూస్తున్నాం. అల్లు అరవింద్ అన్ని ప్రణాళికలు వేసే ఫిబ్రవరి 7ను ఎంపిక చేశారు. ఈ చిత్రానికి ఈ తేదీ కచ్చితంగా సరిపోతుంది' అని చందూ మొండేటి అన్నారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ..'సినిమా రిలీజ్ డేట్‌కు ఏమేం అంశాలు చూడాలని చందూ నన్ను అడిగాడు. సినిమా విడుదల చేయాలంటే పోటీ ఉండకూడదు,సినిమా గురించి ప్రజల్లో ఆసక్తి కలిగించాలి. అన్నిటికంటే ముఖ్యం సినిమా బాగుండాలి. ఈ చిత్రంలో మంచి కంటెంట్ ఉంది. ఫిబ్రవరి 14 ప్రాముఖ్యత అందరికీ తెలుసుకదా.. అందుకే ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 7న విడుదల చేద్దామని వివరించా' అని అన్నారు.'మేము ఈ సినిమా ప్రారంభించినప్పుడు డిసెంబర్‌లో విడుదల చేయాలని భావించాం. ఈ సినిమా షూటింగ్‌కు చాలా పర్మిషన్లు అవసరమయ్యాయి. అలాగే సినిమా క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకూడదు. ఈ సినిమాను చాలా గొప్పగా తెరకెక్కించారు. అక్కినేని అభిమానులు ఈ చిత్రం చూసి కాలర్ ఎగరేస్తారు. ఈ విషయంలో నాది హామీ. ఈ చిత్రం రూ.100కోట్ల క్లబ్‌లో చేరుతుంది' అని బన్నివాసు తెలిపారు.


## 'పుష్ప2: ది రూల్'.. సరిగ్గా నెల రోజులు.. పాప్‌కార్న్ టబ్స్‌తో వినూత్న ప్రచారం..




అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'పుష్ప2: ది రూల్' .రష్మిక కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ డిసెంబరు 5న పాన్ఇండియా స్థాయిలో విడుదల కానుంది. సినిమా విడుదలకు సరిగ్గా నెల రోజుల సమయం ఉండటంతో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఇందులోభాగంగా మంగళవారం సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో పుష్పరాజ్ (అల్లు అర్జున్), భన్వర్‌సింగ్ షెకావత్ (ఫహద్ ఫాజిల్) ఎదురెదురుగా నిలబడి ఉన్నారు. అంతేకాదు, త్వరలోనే ట్రైలర్‌ను కూడా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.మరోవైపు 'పుష్ప2' విడుదలకు నెల రోజులే ఉండటంతో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసే పనిలో ఉంది. ఇందులోభాగంగా అమెరికాలోని థియేటర్స్‌లో వినూత్న ప్రచారానికి తెర తీసింది. పుష్ప బ్రాండ్ పాప్‌కార్న్ టబ్స్, శీతల పానీయాల క్యాన్స్ అమెరికాలోని అన్ని థియేటర్స్‌లో అందుబాటులోకి తీసుకొస్తున్నారు. నవంబరు 13వ తేదీ నుంచి 'కంగువా' ప్రీమియర్స్‌తో ఇవి అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకూ ఏ భారతీయ చిత్రమూ ఇలాంటి ప్రత్యేక ప్రమోషన్ చేయలేదు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతున్నాయి. ట్రైలర్ అప్పుడేనా?'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైరు' అంటూ వచ్చిన పుష్ప1' ట్రైలర్ అప్పట్లో ఎంత ట్రెండ్ అయిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అంతకుమించిన స్థాయిలో ట్రైలర్ కట్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో వారం, పది రోజుల్లోనే ట్రైలర్‌ను తీసుకొచ్చేలా కసరత్తులు చేస్తున్నారు. నవంబరు 15 లేదా 16వ తేదీన ట్రైలర్ విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ట్రైలర్‌ను నేరుగా విడుదల చేస్తారా? ఈవెంట్ పెడతారా? అన్న దానిపై స్పష్టత రావాల్సిఉంది. సినిమా విడుదలకు కనీసం రెండు వారాల ముందు ట్రైలర్ విడుదల చేస్తే, ప్రచారానికి మరింత ఊపు వస్తుంది. ట్రైలర్ మాత్రమే కాదు, ఆ వెంటనే ఐటమ్ సాంగ్ లిరికల్ వీడియోను కూడా విడుదల చేయాలని భావిస్తున్నారు. సుకుమార్-దేవిశ్రీ కాంబినేషన్‌లో ఐటమ్ సాంగ్‌లు ఎవర్‌గ్రీన్. 'పుష్ప'లోనూ 'ఊ అంటావా మావ' పాట ఓ ఊపు ఊపేసింది. ఇప్పుడు 'పుష్ప2' కోసం




దానిని మించేలా ఐటమ్ సాంగ్‌ను సిద్ధం చేస్తున్నారు. కథానాయిక శ్రీలీల ఇందులో ఆడిపాడనున్నట్లు చిత్రవర్గాల టాక్. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న మూవీ కావడంతో అందుకు తగినట్లే వివిధ నగరాల్లో ప్రెస్‌మీట్‌లు, ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లు చేయాలని ప్లాన్ చేస్తున్నారు.



## గురూజీ హీరోయిన్ ఎంట్రా ఇలా చూపిస్తోంది..!

మీనాక్షి చౌదరి .. ఒకే ఒక సినిమాతో టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది ఈ భామ. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ , మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కిన గుంటూరు కారం సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది.అంతకు ముందు కొన్ని సినిమాల్లో నటించినప్పటికీ పెద్దగా గుర్తింపు దక్కలేదు. గుంటూరు కారం సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా చేసిన కూడా ఈ సినిమా ఆమెకు ఫుల్ పాపులారిటీ తెచ్చి పెట్టింది. మీనాక్షి చౌదరి తెలుగులో ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తోంది.మీనాక్షి చౌదరికి మరో బంపర్ ఆఫర్ వచ్చిందని తెలుస్తోంది. ఈ భామకు లేటెస్ట్‌గా చిరంజీవి సినిమాలో అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది. చిరంజీవి ప్రస్తుతం వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర అనే సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమాలో మీనాక్షి దేవకన్యలా కనిపించనుందని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.దీంతో పాటు మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది ఈ హాట్ బ్యూటీ. ప్యాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తుండగా, సితార ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. దళపతి విజయ్ నటిస్తున్న సినిమాలో కూడామీనాక్షి చౌదరినే హీరోయిన్‌గా ఎంపిక చేసినట్టు సమాచారం అందుతుంది. 'మట్కా', హీరో వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న మూవీలో కూడా నటిస్తుంది. దీపావళి సందర్భంగా ఈ భామ నటించిన 'లక్కీ భాస్కర్' సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది.బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్‌లో కనిపించి మెప్పించింది. ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు ఫాలోయింగ్ ఒక్కసారిగా మారిపోయింది. సోషల్ మీడియాలో ఆమెను ఫాలో అయ్యే వారి సంఖ్య మిలియన్ల సంఖ్యలో ఉంది. తాజాగా ఈ భామ తన గ్లామర్ ట్రీట్‌తో అదరగొట్టింది. గ్లామర్ తళుకులతో అభిమానులను మెస్మరైజ్ చేసింది. కళ్లతోనే మత్తేక్కిస్తూ స్టైలిష్ లుక్‌లో ఫొటోలకి పోజులిచ్చింది.మీనాక్షి చౌదరి ఫొటోలపై రియాక్ట్ అవుతున్నారు.నేరుగా స్వర్గం నుండి దిగిపడ్డ దేవకన్యాలా ఉ న్నావ్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే.. గురూజీ చేతిలో పడితే ఏ హీరోయిన్ దశ అయినా మారిపోతుందని కామెంట్లు చేస్తున్నారు

## నా వయసు 25..?గంభీర్ పోస్టుకు షారుక్ రిప్లై




బాలీవుడ్ ప్రముఖ నటుడు షారుక్ ఖాన్,టీమ్ ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది.షారుక్ పుట్టిన రోజు సందర్భంగా ఇటీవల గౌతమ్ పెట్టిన పోస్టుపై నటుడు తాజాగా స్పందించారు. వీరి మధ్య జరిగిన సంభాషణ నెట్టింట వైరల్ మారింది.నవంబరు 2న షారుక్ ఖాన్‌కు గౌతమ్ గంభీర్ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "25 ఏళ్ల వయసు నిండిన వ్యక్తి ఇదిగో..! ఏటా మీరు మరింత యవ్వనంగా మారుతున్నారు. మీ తేజస్సుతో అందర్ని ఆకర్షిస్తున్నారు. ఎప్పుడూ మీ ప్రేమను పంచుతూ ఉండండి" అంటూ పోస్టు చేశారు. దీనిపై షారుక్ తాజాగా స్పందించారు."మీ బ్యాటింగ్ ఆర్డర్ మార్చుకోండి: రోహిత్-విరాట్‌కు కనేరియా కీలక సూచన""నా వయసు 25..? ఒక్కసారిగా నేను చిన్నవయస్కుడిగా భావించా (నవ్వుతూ). మీరిచ్చే స్ఫూర్తికి నా ధన్యవాదాలు. మీరు ఎప్పటికీ నా కెప్టెన్. లవ్ యూ.." అంటూ షారుక్ ఖాన్ రిప్లై ఇచ్చారు. వీరి పోస్టులు కాస్త సోషల్ మీడియా తెగ వైరల్‌గా మారాయి. కాగా.. ఇటీవల ధూమపానంపై షారుక్ కీలక విషయాన్ని వెల్లడించారు. తాను పొగ తాగడం మానేసినట్లు తెలిపారు. కాస్త కష్టంగా అనిపించినా.. తాను మంచి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

## డబ్ల్యూబీఎఫ్ వేదికపై భారత్ సత్తా.. ప్రపంచ టైటిల్ గెలుచుకున్న మన్‌దీప్ జంగ్రా



అంతర్జాతీయ వేదికపై మరోసారి భారత్ సత్తా చాటింది. డబ్ల్యూబీఎఫ్ ప్రపంచ బాక్సింగ్ లో భారత్‌కు చెందిన మన్‌దీప్ జంగ్రా అత్యుత్తమ ప్రతిభను కనబరిచాడు.బ్రిటన్ బాక్సర్‌ను చిత్తు చేసి సూపర్ ఫెదర్‌వెయిట్ ప్రపంచ టైటిల్‌ను గెలుచుకున్నాడు.కేమన్ ఐలాండ్ వేదికగా జరిగిన వరల్డ్ బాక్సింగ్‌లో బ్రిటన్ చెందిన కొనార్ మెకింతోష్‌ను ఓడించాడు. తొలి రౌండ్ నుంచే ప్రత్యర్థులపై పంచులు కురిపించిన మన్‌దీప్.. పదో రౌండ్ వరకు అదే గ్రేస్‌ను కొనసాగించాడు. దీంతో బ్రిటన్ బాక్సర్ పరాజయం పాలయ్యాడు. ప్రపంచ టైటిల్‌ను సాధించిన మన్‌దీప్.. భారత్ కీర్తిని మరింత పెంచాడు. హరియాణాకు చెందిన మన్‌దీప్.. ఒలింపిక్స్‌లో రజత పతక విజేత రాయ్ జోన్స్ దగ్గర శిక్షణ పొందాడు.2014 గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో రజతం సొంతం చేసుకున్నాడు. తన కెరియర్‌లో మొత్తం 12 ఫైట్లలో 11 సార్లు విజయం సాధించాడు. ఏడు సార్లు నాకౌట్ విజయాలు సాధించాడు. ప్రపంచ టైటిల్ గెలుచుకున్న సందర్భంగా మన్‌దీప్ మాట్లాడుతూ.. "ఇది నా జీవితంలో అతి పెద్ద విజయాల్లో ఒకటి. నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నా. ఈ టైటిల్ గెలవడానికి ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తున్నా. నా దేశ కీర్తిని మరింత పెంచడం గర్వంగా ఉంది" అని పేర్కొన్నాడు.

## టాప్ -3కి చేరువగా స్మృతీ మంధాన.. 77 ర్యాంకులు ఎగబాకిన ప్రియా మిశ్రా



మహిళల ఐసీసీ వన్డే ర్యాంకులు వచ్చేశాయి. భారత, న్యూజిలాండ్ క్రికెటర్లు తమ స్థానాలు, పాయింట్లను మెరుగుపర్చుకోవడం విశేషం. టీమ్ఇండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (654) మూడు స్థానాలు ఎగబాకి 9వ ర్యాంకుకు చేరింది.కివీస్‌పై వన్డే సెంచరీ బాదిన స్మృతీ మంధాన ర్యాంకింగ్స్‌లో ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం మంధాన (728) నాలుగో స్థానంలో కొనసాగుతోంది. గతంతో పోలిస్తే 703 పాయింట్ల నుంచి 728కి చేరింది. దీంతో టాప్ -3 ర్యాంకుకు చేరువగా వచ్చింది. లారా వాల్వార్డ్ట్ (756), నాట్ స్కివెర్ బ్రంట్ (760), చమరి ఆటపట్టు (733) మూడు స్థానాల్లో నిలిచారు. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (538) భారత్ తరఫున టాప్-20లో నిలిచిన మూడో ప్లేయర్ కావడం విశేషం. ప్రస్తుతం ఆమె ఒక ర్యాంక్‌ను మెరుగుపర్చుకుని 19వ స్థానంలో ఉంది.బౌలింగ్ విభాగంలో దీప్తి శర్మ రెండో ర్యాంక్‌లో కొనసాగుతోంది. ప్రస్తుతం 703 పాయింట్లు సాధించిన దీప్తి ర్యాంకు విషయంలో మాత్రం మార్పు లేదు. పాయింట్లను కాస్త మెరుగుపర్చుకుంది. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ (770) అందరికంటే ముందుంది. భారత యువ బౌలర్ ప్రియా మిశ్రా ఏకంగా 77 స్థానాలను మెరుగుపర్చుకోవడం గమనార్హం. దీంతో తొలిసారి వందలోపు ర్యాంకుల్లోకి వచ్చింది. ప్రస్తుతం 271 పాయింట్లతో 83వ స్థానం దక్కించుకుంది. రేణుకా సింగ్ (424) కూడా నాలుగు స్థానాలను మెరుగుపర్చుకుని 32వ ర్యాంకును సొంతం చేసుకుంది. ఆల్‌రౌండర్ల జాబితాలో దీప్తి శర్మ ఒక్క ప్లేయరే భారత్ నుంచి టాప్-10లో ఉంది. ఆమె 378 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. ఈ విభాగంలో దక్షిణాఫ్రికా క్రీడాకారిణి మరిజన్నె కాప్ (404) అగ్రస్థానంలో ఉంది.

## మీ బ్యాటింగ్ ఆర్డర్ మార్చుకోండి: రోహిత్-విరాట్‌కు కనేరియా కీలక సూచన



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజన్‌లో భాగంగా భారత్ చివరి టెస్టు సిరీస్‌ను ఆడనుంది. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో బరిలోకి దిగనుంది. ఓపెనర్‌గా రోహిత్ శర్మ, వన్‌డౌన్‌లో విరాట్ కోహ్లి వస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఆసీస్‌తో టెస్టు సిరీస్‌లో మాత్రం బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసుకుంటే ఉత్తమమని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా సూచించాడు. ఫాస్ట్, బౌన్సీ ట్రాక్‌లపై వీరిద్దరు కీలక పాత్ర పోషిస్తారని వ్యాఖ్యానించాడు."ఓపెనింగ్ స్థానంలో ఇప్పటికీ రోహిత్ శర్మ కంఫర్ట్‌గా ఉంటున్నాడా? అనేది ఆలోచించుకోవాలి. లేకపోతే వన్‌డౌన్‌లోకి రావాలి. కొత్త బంతితో అతడు కాస్త ఇబ్బంది పడుతున్నట్లు అనిపించింది. పేస్ బౌలర్లకు దొరికిపోతున్నాడు. ఆస్ట్రేలియాలోనూ పిచ్‌లు ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. ఇదే తరహాలో ఆడితే మాత్రం ఇబ్బందులు తప్పవు. యశస్వి జైస్వాల్‌తో కలిసి శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించాలి. రోహిత్ వారి తర్వాత రావాలి. విరాట్ ఎప్పటిలానే రెండో డౌన్‌లో ఆడితే సరిపోతుంది. అలా కాకుండా.. విరాట్ అయినా ముందుకు వచ్చినా ఫర్వాలేదు..

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918

Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamjal, Rangareddy-Dist-501510.

తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| బుధవారం 06 నవంబర్ - 2024 || పేజీలు : 4

### స్కూల్‌కి వెళ్లిన 1వ తరగతి బాలుడు శవమై తిరిగొచ్చాడు..

# స్కూల్లో అసలేం జరిగింది?




**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** స్కూల్‌కు వెళ్లిన ఆరేళ్ల బాలుడు శవమై తిరిగొచ్చిన ఘటన హైదరాబాద్ శివార్లలోని హయత్ నగర్‌లో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో అజయ్ అనే బాలుడు 1వ తరగతి చదువుతున్నాడు. దీపావళి సెలవుల తరువాత సోమవారమే స్కూల్స్ తెరిచారు. ఎప్పటిలాగే అజయ్ తల్లిదండ్రులు పొద్దున్నే ఆ బాలుడిని రెడీ చేసి స్కూల్‌కు పంపించారు. అప్పుడు సమయం సాయంత్రం 3 గంటల 45 నిమిషాలు అవుతోంది. బాలుడు ఇంకొద్ది సేపట్లో ఇంటికి తిరిగి రావాల్సి ఉంది. ఆ తల్లిదండ్రులు బాలుడి కోసం ఎదురుచూస్తున్నారు. అంతలోనే స్కూల్ నుండి ఓ బ్యాడ్ న్యూస్ వచ్చింది. "మీ బాబు అజయ్‌పై స్కూల్ గేట్ విరిగిపడింది. అజయ్‌కు గాయాలయ్యాయి. ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నాడు. స్కూల్ సిబ్బంది బాబుని హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. అక్కడికి రండి" అని చెప్పారు. అప్పటికే అజయ్ కోసం ఎదురుచూస్తోన్న ఆ తల్లిదండ్రులకు ఆ వార్త షాక్ కొట్టినట్లనిపించింది. అసలేం జరుగుతుందో కూడా అర్థం కాలేదు. ఆలోచించేంత సమయం కూడా లేదు. వెంటనే స్కూల్ సిబ్బంది చెప్పినట్లుగా ఆస్పత్రికి పరుగులు తీశారు. మరోవైపు బాలుడిని స్కూల్ సిబ్బంది తొలుత స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి వనస్థలిపురం ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ అప్పటికే జరగకూడని ఘోరం జరిగిపోయింది. అజయ్‌ను పరీక్షించిన డాక్టర్లు, అప్పటికే అతడు చనిపోయినట్లు ధృవీకరించారు.

**స్కూల్ సిబ్బంది ఏం చెబుతున్నారు?**

స్కూల్ ముగిసే ముందు పిల్లలంతా బయట ఆడుకుంటున్నారు. ఆ క్రమంలోనే కొంతమంది పిల్లలు స్కూల్ మెయిన్ గేటు ఎక్కి ఊగుతున్నారు. వారు దిగివెళ్లిపోయిన తరువాత అజయ్ కూడా అదే గేటు పట్టుకుని వేళ్లాడాడు. కానీ అప్పటికే తుప్పుపట్టిన ఆ గేటు విరిగి అజయ్‌పై పడింది. పక్కనే ఉన్న మరో బాలుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కానీ అజయ్‌ను మాత్రం ఆస్పత్రికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందని స్కూల్ సిబ్బంది చెబుతున్నారు.

**అజయ్ తల్లిదండ్రులకు, జనానికి అర్థం కాని ప్రశ్న**

ఏదేమైనా బుడిబుడి అడుగులేసుకుంటూ స్కూల్‌కి వెళ్లిన బాలుడు ఇక లేడనే చేదునిజాన్ని ఆ తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇందులో తప్పెవరిది ? తెలిసీ తెలియని వయస్సులో గేటు పట్టుకుని వేళ్లాడిన బాలుడిదా? ఆ తప్పు చేయకుండా ఆపలేకపోయిన అక్కడి సిబ్బందిదా? లేక తుప్పుపట్టిన గేటు ప్రమాదకరం అని తెలిసి కూడా దానిని అలాగే వదిలేసిన స్కూల్ హెడ్ మాస్టర్‌దా? ఇది అజయ్ తల్లిదండ్రులనే కాదు.. తమ ఇంట్లో ఆ వయస్సు పిల్లలున్న ప్రతీ ఒక్కరినీ వేధిస్తోన్న ప్రశ్న.

## అధికారంలో లేకున్నా.. ప్రజల్లోనే రాహుల్ గాంధీ



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** "దేశంలో సామాజిక న్యాయం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి నిరంతరం పోరాటం సాగిస్తున్నది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పనిచేసేది, వారి తరపున గళాన్ని వినిపించేది కాంగ్రెస్ మాత్రమే" అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. కేంద్రంలో అధికారంలో లేకపోయినా తమ నేత రాహుల్‌గాంధీ దేశమంతా పర్యటిస్తున్నారని వివరించారు. అలాంటిది.. ఓడిపోయిన కేసీఆర్ ఎక్కడున్నారని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కారు, రాహుల్‌గాంధీపై బీఆర్ఎస్ నేతలు చేసిన ఆరోపణలకు కౌంటర్‌గా మంగళవారం ఆయన పది ప్రశ్నలతో ఓ బహిరంగ లేఖను విడుదల చేశారు. "మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన 1,200 మంది విద్యార్థులు, యువకుల కుటుంబాలను బీఆరెస్ పెద్దలు ఎందుకు విస్మరించారు? 2014 జూన్ 14న ముఖ్యమంత్రి హెూదాలో అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన తీర్మానంలో కేసీఆర్ స్వయంగా 1,200 మంది అమరులు అని పేర్కొన్నారు. ఆ తర్వాత అనేక సార్లు మాటమార్చి.. అమరుల సంఖ్యను వేర్వేరు ఉత్తర్వుల్లో 585కు కుదించారు. మిగతా 615 మంది ఏమైపోయారన్నదానిపై పదేళ్ల విధ్వంస పాలనలో ఎప్పుడైనా ఆత్మవిమర్శ చేసుకున్నారా? ప్రాణత్యాగం చేసిన అమరుల కుటుంబాలకు రూ.10 లక్షల నగదు, గృహవసతి, సాగు భూమి, కుటుంబానికో ఉద్యోగం, ఉచిత విద్య, వైద్యం ఇప్పిస్తామన్న హామీలు ఏమయ్యాయి?" అని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. దళిత సీఎం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కేజీ–టు–పీజీ ఉచిత విద్య ఏమయ్యాయని నిలదీశారు. కాళేశ్వరంతో ఏడు జిల్లాల్లోని 16.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని నమ్మబలికారని, లక్ష ఎకరాలనైనా సాగులోకి తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి







**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 5 :** ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మంగళవారం రోజు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని ప్రారంభాలు, శంకుస్థాపనలు చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోని 2,6,9,10,12,14,20,21,22,24 వార్డులలో 8 కోట్ల 9లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. ఇబ్రహీంపట్నం కేంద్రంలో లోని డిసిఎంస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా తుర్క యంజాల్ మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు మన్నె గూడ లో టీజీఐఐసి నుండి 2 కోట్ల 20 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాప చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్రా రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ రెడ్డి రాం రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, మున్సిపల్ చైర్మన్ లు మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, కప్పరి శ్రవంతి చందు, పీసీసీ ప్రధాన కార్యదర్శి బి. మహిపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.గురునాథ్ రెడ్డి, సీనియర్ నాయకుడుఈసి శేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ లు గుండ్ల పల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, బర్ల మంగ జగదీష్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్, కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజకవర్గం లోని రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## రాహుల్.. సమాధానం చెప్పు

# ఆరు గ్యారెంటీల అమలు ఏమైంది?



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** 'కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టుకొని తెలంగాణకు వస్తున్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు.

2లో

## మూలి బుచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన అభిషేక్ రెడ్డి
## రోడ్డు ప్రమాదంలో గాయాలైన బాధితులకు అండగా ఉంటాం
# మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు




**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 05) :** యాచారం మండల కేంద్రంలో సోమవారం రాత్రి డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ ముందు కారు, ఆటో, బైక్ ఒక దానికి ఒకటి ఢీకొట్టడంతో రోడ్డు ప్రమాదం లో నంది వనపర్తి గ్రామానికి చెందిన ములి బుచ్చమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో నగరానికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయిందని తెలిసిందే. మంగళవారం ఇబ్రహీంపట్నంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం దగ్గర ఎమ్మెల్యే తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాగర్ హైవే రోడ్డులో ఈ మధ్యన రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయన్నారు. యాచారం మండల ప్రజలు మాడుగుల మండలం, మర్రిగూడ మండలం రైతుల పొలంలో కి పత్తి చేను పోయి సాయంత్రం ఐదు గంటలకే పని ముగించుకొని రావాలని సూచించారు. ఆటోలో ఎక్కువమంది కూలీలు ప్రయాణం చేయొద్దని ఆయన సలహా ఇచ్చారు. గాయాలైన కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం అందిస్తామని తెలియజేశారు. నందువనపర్తిలో రోడ్డు ప్రమాదంలో కొంతమంది గాయాలు, ఒకరి మృతి పట్ల కన్నీరు మున్నీరై శోక సంద్రంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, రమావత్ శ్రీనివాస్ నాయక్, బిల్లా కంటి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్క నరసింహ, కక్కునూరి అమృత సాగర్, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ , మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, కొంగళ్ళ జోగి రెడ్డి, ముడెడ్ల వెంకటరెడ్డి, పంది సుధాకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆవేదన సభ విజయవంతం
# ఆసరా పింఛన్లు పెంచాలని డిమాండ్

## ముఖ్యమంత్రి దివ్యాంగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
## విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 05) :** దివ్యాంగులకు ఆసరా పింఛన్ పెంచాలని రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, మాల్ ఆసరా పింఛన్ దారులు ఆవేదన సభ విజయవంతమైంది. మంగళవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే తాడోపేడో తేల్చుకుంటామ ని ఆవేదన సభలో తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆసరా పింఛన్ లు వికలాంగులకు ఇవ్వడం న్యాయబద్ధమని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి పింఛన్లు పెంచి అమలు చేయాలన్నారు. లేనియెడల ఈనెల 26న హైదరాబాదులో వేలాది మంది దివ్యాంగులతో సభను ఏర్పాటు చేయునట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ దాసు వెంకట చారి,గుద్దేటి సైదులు, జిల్లా అధ్యక్షులు కరెంటు శ్రీనివాస్,మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్,జిల్లా ప్రధాన కార్యదర్శి,యాచారం జంగయ్య, గువ్వల యాదయ్య,మద్దెల బాలరాజ్,జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ సలీం, మాజీ సర్పంచులు సుభాన్, బెల్లి జంగయ్య, బోడ ముత్యాలు, మండల్ నాయకులు మంద లింగం, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచయ్య, కళాకారులు కుమార్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్.. సమాధానం చెప్పు ఆరు గ్యారెంటీల అమలు ఏమైంది?

రాహుల్ గాంధీకి ఆరు గ్యారెంటీలపై సమాధానం చెప్పే దమ్ముందా..?' అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పిన తర్వాతే రాహుల్ తెలంగాణకు రావాలని అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు సంజయ్ శంకుస్థాపన చేశారు. రుద్రంగి, కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామల్లోని ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీలతో కర్ణాటక, తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్.. మహారాష్ట్రలోనూ దొంగ హామీలు, అబద్ధాలతో ఓట్లు దండుకోవాలని చూస్తోందని విమర్శించారు.తెలంగాణలో గ్యారెంటీలను అమలు చేస్తున్నట్లు, ఎంతో అభివృద్ధి చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటూ మహారాష్ట్రలోని పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం సిగ్గు చేటన్నారు. గతంలో కేసీఆర్ ఇలాగే తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర, పంజాబ్‌లో పంచారని.. కాంగ్రెస్ నేతలు ఆయన్ను మించిపోయారని మండిపడ్డారు. ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతూ మహారాష్ట్ర ఎన్నికలకు తెలంగాణ పైసలను వాడుకుంటారా..? అని విమర్శించారు. బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరిగే అవకాశం ఉందని పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బోలాసింగ్ తెలిపారు. పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం జనవరి వరకు కొనసాగుతుందని చెప్పారు.

# నేడు మంచాల మండలంలో ధాన్యం
# కొలుగోలు కేంద్రాలు ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**మంచాల,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 5 :** నేడు మంచాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని, మంచాల మండలం వ్యవసాయ సొసైటీ బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి అన్నారు. మంచాల మండలం కేంద్రంలో బుధవారం నాడు ప్రారంభించబోయే దాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాట్లను మంగళవారం నాడు పరిశీలించడం జరిగింది. మంచాల మండల ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం నాడు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించనున్నారని, తెలిపారు. ముందుగా లోయపల్లి గ్రామం మొదలుకొని బోడ కొండ,మంచాల మండలం కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభిస్తారు, అనంతరం మంచాల మండలం ఎంపీడీవోకార్యాలయంలో బుగ్గ రామలింగేశ్వర.స్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఉంటుంది.తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే కులగణన సర్వేగురించి అన్నిశాఖలఅధికారులతో సమావేశం జరుగుతుందన్నారు.మంచాల మండలంలో ఏర్పాటు చేయబోయే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైతులుఅధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు రైతులు ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతుధర ప్రకటించిందని రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతు క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వింజమూరి రామిరెడ్డి, బ్యాంకు డైరెక్టర్ జనిగె వెంకటేష్ యాదవ్, మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రాల్లోనే ధాన్యం..రైతు పరిస్థితి దైన్యం



**శాసనసభ న్యూస్ ప్రతినిధి :** జిల్లాలోని అన్ని మండలాల్లో 15 రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే గుండాలలో మాత్రం ఎట్టకేలకు రెండు రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో అన్నదాతలు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వస్తున్నారు. రోజుల తరబడి ఎదురు చూసినా కొనుగోలు కేంద్రాలు సమయానుకూలంగా ప్రారంభించక పోవడంతో ఇప్పటికే సగం మంది రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చిన ధాన్యాన్ని తూకం వేయడానికి మ్యాచర్ రాకపోవడంతో అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. మరోవైపు ప్రతీ రోజు మబ్బులు వస్తుండడంతో మళ్లీ వర్షం ఎక్కడ పడుతుందో నని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రాల్లోకి తీసుకు వచ్చిన ధాన్యాన్ని ప్రతి రోజు ఉదయం పూట ఎండబోసి సాయంత్రం సమయంలో కుప్పపోయాల్సి వస్తోంది. సుమారు పది రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభాలు, అధికారుల పరిశీలనలే తప్ప కొనుగోళ్లు మాత్రం జరగడం లేదని రైతులు పేర్కొంటున్నారు. మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల మండలాల్లో వరి కోతలు ప్రారంభమైన వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ కపోవడంతో ఇప్పటికే 60 శాతం మంది రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయించారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటా రూ.2320 ఉండగా, ప్రైవేటు వ్యాపారులు పచ్చి ధాన్యం (తూర్పార బట్టకుండా, ఆరబెట్టకుండా)రూ.2వేల నుంచి 2050కి కొంటున్నారు.

# గుండ్రపల్లి లో సీ.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**చండూర్ నవంబర్ 5 (శాసనసభ న్యూస్) :** చండూర్ మండలం పరిధిలో గుండ్రపల్లి గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజెగోపాల్ రెడ్డి సహకారంతో మంజురైన సీ.ఎం. రిలీఫ్ ఫండ్ 55 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ చండూర్ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారము, గుండ్రపల్లి మాజీ సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు కాసాల పాండురంగారెడ్డి చేతుల మీదుగా ఆ గ్రామానికి చెందిన తిరుమణి సత్యవతి వైఫ్ ఆఫ్ రఘుపతి అందజేయడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వందనపు నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు భూతరాజు యాదయ్య, తీగల శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ట ధర్మారెడ్డి, టేకుల వెంకట్ రెడ్డి, నరసింహ,చారి, యాదయ్య ,వెంకన్న, అనుమల్ల వెంకటయ్య, బొల్లం వెంకన్న, అనుమల్ల యాదయ్య, ఎలవర్తి సైదులు,వీరమల్లగణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

**- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**



**చండూర్ నవంబర్ 5 (శాసనసభ న్యూస్) :** చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు కరపత్రాలు ఆవిష్కరిస్తూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువతను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మోసగిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత నిరుద్యో యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడుస్తున్నా హామీ నెరవేర్చలేదని అన్నారు. ఈనెల 10,11 తేదీలలో వలిగొండ పట్టణంలో డివైఎఫ్ఐ ద్వితీయ జిల్లా మహాసభలు జరుగుతా ఉన్నాయని ఈ మహాసభలకు 600 యువత హాజరవుతా ఉన్నారని విద్య ఉపాధి అవకాశాలకై ఉ ద్యమ కార్యచరణ రూపొందుతుందని అన్నారు. ఉపాధి అవకాశల కోసం ఉద్యమించాలని అన్నారు.జిల్లా మహాసభలను జపరించాలని కోరారు.ఈ కరపత్రల ఆవిష్కరణ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాస్ నరేష్, పల్లె శివకుమార్ ,నాయకులు దొడ్డి లింగస్వామి,బోదాసు వెంకటేశం, బోడిగే సైదులు,వనం విజయ్ కుమార్, పల్లె అనిల్ కుమార్, పాలమాకుల రాకేష్, గంగాదేవి లింగస్వామి, మాదాగోని లింగస్వామి, మనీ తదితరులు పాల్గొన్నారు.

# రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని అంగడిపేట గ్రామస్తుల వినతి

**చండూరు, శాసనసభ న్యూస్ నవంబర్ 5 :** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడి పేట గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన నలబైమంది గ్రామస్తుల సంతకాలతో ఏప్రిల్ 5 తేదీన డిపో మేనేజర్ కు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. బస్ స్టాప్ లు ఊరికి చివరి వైపు వుండడం వల్ల మద్యలో వున్న కాలనీ వాసులకి ఇబ్బందిగా ఉందని ఆరోజు వినతి పత్రంలో తెలిపారు. అంగడి పేట ఎస్సీ కాలనీ లో రిక్వెస్ట్ బస్ స్టాప్ గురించి కాలనీ ప్రజలు మాట్లాడుతూ నల్గొండ జిల్లా డిపో మేనేజర్ కి వినతి పత్రం ఇచ్చి ఏడు నెలలు అవుతున్నా ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. అదేవిధంగా చండూర్ నుండి వయా గటుప్పల్ మీదుగా చౌటుప్పల్ వైపు వెళ్లే బస్సులు టైం కి రావడంలేదని అదనంగా ఒకటి రెండు బస్ లు పునరుద్ధరించాలన్నారు. మా గ్రామ సమస్యలు పరిగణలోకి తీసుకొని నల్గొండ జిల్లాడిపో మేనేజర్ స్పందించి ఈ సమస్యను పరిష్కారం చేయగలరని, అంగడిపేట గ్రామస్తులు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కలుషితాహార ఘటనపై విచారణ

**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** కలుషితాహారం తినడంతో అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన గరుకుల విద్యార్థినులు మహాలక్ష్మి, జ్యోతి, శైలజను మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ మంగళవారం పరామర్శించారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ విద్యార్థినులు ఇంటి నుంచి తెచ్చుకున్న తినుబండారాలు తినడం వల్లే అస్వస్థతకు గురయ్యే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారన్నారు. హాస్టల్‌లో అదే ఆహారాన్ని తిన్న సిబ్బంది ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నారని చెప్పారన్నారు.ఆహార పదార్థాలను పరీక్షకు పంపారని, ఆ నివేదిక వచ్చిన తర్వాత ఈ ఘటనకు బాధ్యులు అధికారులని తేలితే చర్యలు తీసుకుంటామని చెప్పా రు. విద్యార్థినులను పరామర్శించిన మాజీ మంత్రి హరీశ్‌రావు ఏదో సాకు దొరికింది కదా అని ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని సురేఖ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హాస్టళ్ల నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నామన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర



రాజనర్సింహ నిమ్స్ డైరెక్టర్‌కు ఫోన్ చేసి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మహాలక్ష్మి, జ్యోతి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, శైలజకు వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నామని నిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.వాంకిడిపై రాజకీయం చేయొద్దు: సీతక్క హైదరాబాద్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ ఘటనను రాజకీయం చేయటం తగదని, ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవటం ఆపాలని మంత్రి సీతక్క అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన విమర్శలను ఆమె ఖండించారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

# బిల్డర్లకు ఏడుపొక్కటే తక్కువ

**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** “రియల్ ఎస్టేట్ రంగం గురించి నాకంటే ఎక్కువ ఎవరికి తెలియదని రేవంత్‌రెడ్డి చెప్పిండు..సీఎం పదవంటే గుంపు మేస్త్రీ పోస్టు అన్నడు.. ఇప్పటివరకు నిర్మాణరంగానికి మేలు జరిగే ఒక్క నిర్ణయం తీసుకోలేదు. పక్కకు తీసుకెళ్లి మాట్లాడితే బిల్డర్లు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు ఏడుపొక్కటే తక్కువ. వాళ్లు అధికారంలోకి వచ్చి 11 నెలలైంది. అభివృద్ధి ఎక్కడ..? రాష్ట్రంలో ఏంజరుగుతోంది..? 24 గంటల విద్యుత్తు సరఫరానూ అందించడంలేదు” అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ రియల్టర్ల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయినిగమాగమంలో నిర్వహించిన సమావేశంలో, ఆటో డ్రైవర్ల జేఏసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. “తెలంగాణ మీద అవగాహన లేని వారి అనాలోచిత చర్యలతో రాష్ట్రంలోని అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోంది.హైడ్రా ఒక బ్లాక్‌మెయిల్ దుకాణం. సీఎం కుర్చీ కాపాడుకోవాలంటే.. ఢిల్లీకి పైసలు పంపాలి. పంపకపోతే వాడు ఊరుకోడు. హైడ్రా పేరు చెప్పి బిల్డర్లను పిలుస్తున్నడు. బెదిరిస్తున్నడు. అందుకే మార్కెట్ ఆగమాగం జగన్నాథం. ఎవ్వరి దగ్గరా పైసల్లేవు.. రేవంత్‌రెడ్డి, ఆయన అన్న వద్ద ఉండొచ్చు’ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. శక్తికి మించి పెట్టుబడులు పెట్టామని, తమ భూములు అమ్ముడుపోవడం లేదని, పరిస్థితి ఇలానే ఉంటే చిన్న బిల్డర్లు పూర్తిగా చితికిపోతారని, రైతుబంధు వేస్తే పన్నుల రూపంలో ఆ డబ్బు ప్రభుత్వానికే వస్తుందని, మార్కెట్లో లావాదేవీలు జరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలిచేది బీఆర్ఎస్ అని రేవంత్‌రెడ్డికీ తెలుసని, తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతికార చర్యలంటూ పిచ్చి ఆలోచనలు చేయలేదని, సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టామని చెప్పారు. గతంలో బంగారం, బ్యాంకు డిపాజిట్లు చేసే వర్గాలు భూమి మీద పెట్టుబడి పెట్టడం మొదలుపెట్టాయని, ఇప్పుడు ఆ వర్గాల వాళ్లంతా ఆందోళన



చెందుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఆ పార్టీ నాయకులే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, నల్లగొండలో జరిగిన ఓ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముందు కొందరు నాయకులు అసహనం వ్యక్తం చేశారన్నారు. రియల్టర్ల ఇబ్బందులపై అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని చెప్పారు. రెరాను సంప్రదిస్తూ లీగల్ ఓపినియన్ తీసుకొని రియల్టర్ల ఫోరం మరింత బలపడాలని కేటీఆర్ సూచించారు.ఆటో డ్రైవర్లకు నెలకు రూ.5 వేలివ్వండి‘అసెంబ్లీ ఎన్నికల ముందు హైదరాబాద్‌కు ప్రచారానికి వచ్చిన రాహుల్‌గాంధీ ఆటోలో అజారుద్దీన్‌తో కలిసి ప్రయాణించి డ్రైవర్లకు రంగుల కలలు చూపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా.. ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చింది’ అని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని 6.5 లక్షల మంది ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని, గతంలో ఖర్చులుపోను నిత్యం రూ.800 వరకు మిగలగా.. ఇప్పుడు రూ.200-300 గిట్టుబాటయ్యే పరిస్థితి కూడా లేదన్నారు. శాసనసభలో ఆత్మహత్యలు చేసుకున్న డ్రైవర్ల పేర్లతో సహ చెప్పామని, అయినా ప్రభుత్వం ఆదుకోలేదని మండిపడ్డారు. యేడాదికి రూ.12 వేలు ఇస్తామన్న హామీని ఇప్పటికీ నెరవేర్చలేదని, మానవీయ దృక్పథంతో ప్రతి నెలా ఆటో డ్రైవర్లకు రూ.5 వేలు ఇవ్వాలని కోరారు. ఎన్ని కేసులు పెట్టినా.. జైల్లో పెట్టినా.. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల కోసం పోరాడతామని కేటీఆర్ అన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా బస్ పాసులు పంపిణీ

### బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్



యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 05) : మండల పరిధిలో మొండి గౌరెల్లి గ్రామ శాఖ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 40 మందికి దివ్యాంగులకు ఉచితంగా బస్ పాసులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఏ ఆపద వచ్చిన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, మాదం జంగయ్య, తెలంగాణ ఆర్టీసీ నుండి హైదరాబాద్ డిపో 2 నాయిని అంజయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి జెడ్ పి హెచ్ ఎస్ ను వసతులను పరిశీలించిన

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



నాంపల్లి, శాసనసభ న్యూస్ నవంబర్ 5 : నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం నాడు పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు, వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలను పరిశీలించగా వంట చేస్తున్న వారు వంట వండేందుకు సామాగ్రి సరిగ్గా లేక ఇబ్బందిగా ఉందని వారు తెలియజేయగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విద్యార్థులకు అన్నం వండే గిన్నెల సామాగ్రిని తన సొంత ఖర్చులతో భోజనశాలకు ఇప్పించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది పడొద్దని, కష్టపడి చదువుకొని మంచి విద్యావంతులు కావాలని, మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని, ఏఇబ్బంది వచ్చినా సహాయం చేయడానికి ఈ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఆయన అన్నారు. వెంటనే స్పందించిన నాంపల్లి మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వంట సామాగ్రిని తీసుకువచ్చి ప్రారంభించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే స్పందించిన తీరును కొనియాడారు.

# మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభ జయప్రదం చేయాలి - బండ శ్రీశైలం



చందూర్ నవంబర్ 5 (శాసనసభ న్యూస్) : డిసెంబర్ 2,3,4, తేదీలో మిర్యాలగూడలో జరిగే సిపిఐ(ఎం ) బహిరంగ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం గట్టుపల్ మండల కేంద్రంలో మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్గొండ జిల్లాను సస్యశ్యామల చేసే శ్రీశైలం సొరంగం మార్గం, గండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వలన పనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదు అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దివాలి తీయించాయన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్ష లాగా మారింది అన్నారు. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరియాయి అన్నారు. నిరుద్యోగం, అవినీతి, ధరలు విలయ తాండవం చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అంబానీ ఆదోని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందని విమర్శించారు. 20వేల మందితో, రెండు వేల మంది హెడ్సెట్ తో, వెయ్యి మంది రెడ్ సారీ తో, కోలాటాలాటలు, నృత్యం ఆటపాటలతో భారీగా ర్యాలీతో బహిరంగ సభ జరునట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర పార్లమెంట్లో చట్టం చేయాలని, మహిళలపై దాడులు,అత్యాచారాలు అరికట్టాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, డిపిఆర్ ను ఆమోదించాలని, ప్రభుత్వ శాఖలో వివిధ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగ జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి చెల్లించాలని పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, టేకుమట్ల కృష్ణ, రావుల నరసింహ, బి. శివకుమార్, వల్లూరి శ్రీశైలం, పడసబోయిన యాదగిరి, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెంలో 10 కోట్లతో సీవోఈ!



హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సహజ, సేంద్రియ వ్యవసాయానికి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)' ఏర్పాటుకు రూ. 10 కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తికి ఆమోదం తెలిపింది. ఈ విషయంపై తుమ్మల గత నెలలో కేంద్రానికి లేఖ రాశారు. దీనికి కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందిస్తూ.. ఎంఐడీహెచ్ పథకంలో సహజ, సేంద్రియ వ్యవసాయానికి సీవోఈలను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి భద్రాద్రి కొత్తగూడెంలో సీవోఈ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ఈ కేంద్రాల్లో ఉద్యాన పంటల రైతులకు శిక్షణ, సహకారం అందుతుందన్నారు. అలాగే పామాయిల్ సాగులో జాతీయస్థాయి లక్ష్య సాధనలో రాష్ట్ర ప్రభుత్వం కృషిని చౌహాన్ అభినందించారు. తుమ్మల విజ్ఞప్తి మేరకు కేంద్ర అధికారుల బృందం త్వరలో తెలంగాణలో పర్యటించి, రాష్ట్ర ప్రభుత్వం, పామాయిల్ రైతులతో సంప్రదింపులు జరుపుతుందన్నారు. తుమ్మల ప్రతిపాదనల మేరకు పామాయిల్ గెలల ధర పెరుగుదలకు ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 27.5 శాతానికి పెంచామని చౌహాన్ తెలిపారు. కాగా, ఈ నిర్ణయంతో పామాయిల్ గెలల ప్రస్తుత ధర 19,144కు చేరిందని తుమ్మల పేర్కొన్నారు. రూ.20 వేలు కూడా దాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ ధర రూ. 1,25,000 తగ్గకుండా ఉండేందుకు దిగుమతి సుంకాన్ని పెంచుతూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. పెరిగిన ధరలతో రాష్ట్రంలో చాలామంది రైతులు పామాయిల్ సాగు వైపు చూసే అవకాశం ఉందన్నారు.

# ఆహార నాణ్యతపై ఫిర్యాదులకు.. కలెక్టరేట్లలో ప్రత్యేక విభాగం




హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : ఆహార నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం కలెక్టరేట్లలోనే ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. మంగళవారం వెంగళరావు నగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో రాష్ట్ర ఆహార భద్రతా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధుల్లో చిరుతిళ్లు అమ్మే వ్యాపారులకు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో దామోదర మాట్లాడారు. ప్రతి హోటల్, రెస్టారెంట్, ఫుడ్ స్టాల్, హాస్టల్, హాస్పిటల్, ఆఫీసులలో ఉండే క్యాంటీన్లను అధికారులు తనిఖీలు చేస్తున్నారని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయన్నారు. హోటళ్లు, జనాభా సంఖ్యకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల సంఖ్యను పెంచబోతున్నామని వెల్లడించారు. నాచారం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌ను ఆధునీకరిస్తున్నామని, వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో కొత్తగా మూడు ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇవి గాక మరో 5 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను తీసుకొస్తున్నామన్నారు. సంవత్సరానికి కనీసం 24 వేల ఆహార పదార్థాల నమూనాలను పరీక్షించేలా ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కాగా, వరంగల్‌లోని భద్రకాళి దేవస్థానానికి, హైదరాబాద్‌లోని శ్రీ జయలక్ష్మి మాతా యోగా సెంటర్ ట్రస్ట్‌కు మంత్రి దామోదర రాజనర్సింహ భోగ్ సర్టిఫికెట్‌ను అందజేశారు. అత్యంత శుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని తయారు చేసే దేవస్థానాలు, మందిరాలకు ఈ సర్టిఫికెట్ ఇస్తారు.